క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో హోమం

చారకొండ: మండలంలోని జూపల్లిలో సోమవారం కాటమయ్య ఆలయంలో భక్తిశ్రద్ధలతో యజ్ఞం, హోమం నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య దంపతులు హోమం ఆచరించారు. భక్తులకు అన్నదానం చేశారు. మంగళవారం కాటమయ్య బోనాలు నిర్వహిస్తున్నట్లు గౌడ సంఘం అధ్యక్షుడు దశరథం గౌడ్‌, హుస్సేన్‌ గౌడ్‌లు తెలిపారు. అన్నదానానికి సహకరించిన ఎండీ రియాజ్‌కు గౌడ సంఘం సభ్యులు సన్మానించారు.

ఇంటి నిర్మాణానికి రూ.లక్ష సాయం



చారకొండ: మండల కేంద్రానికి చెందిన పంచాయతీ కార్మికుడు కొప్పు నరేష్‌ నూతనంగా ఇంటి నిర్మాణాన్ని చేపట్టాడు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుండటంతో మాజీ ఎంపీపీ నిర్మల, సర్పంచ్‌ విజేందర్‌ గౌడ్‌ సోమవారం పంచాయతీ కార్మికుడికి రూ.లక్ష ఆర్థికసాయం అందజేశారు. మాజీ ఉప సర్పంచ్‌ రాణి, నరేందర్‌ రెడ్డి, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి నాటక పుస్తకావిష్కరణ



వెల్దండ: మండలంలోని చెర్కూర్‌లో సోమవారం విరాట్‌ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జయలు నాటక పుస్తకాన్ని భక్తబృందం సభ్యులు ఆవిష్కరించారు. అనంతరం పుస్తక ముద్రదాత మాజీ ఉపసర్పంచ్‌ నరసింహను సన్మానించారు. కార్యక్రమంలో గోలి దశరథ్‌రెడ్డి, రామచంద్రయ్య, వెంకటాచారి, భీమయ్యగౌడు, రామచంద్రయ్య, సత్యం, విజయేంద్రచారి, భిక్షపతి, ప్రశాంత్‌, అలీలుద్దీన్‌, లాలయ్య, లవకుశ, రమేష్‌, కృష్ణ, బాలకృష్ణ, వంశీ తదితరులు ఉన్నారు.

దుప్పట్లు పంపిణీ

కల్వకుర్తి రూరల్‌: లయన్స్‌క్లబ్‌ వ్యవస్థాపకుడు మెల్విన్‌ జోన్స్‌ జన్మదినం సందర్భంగా సోమవారం కురుమిద్దలో 75 మంది వృద్ధులకు, వితంతువులకు లయన్‌ బండేల రామచంద్ర రెడ్డి దుప్పట్లను అందజేశారు. కార్యక్రమంలో సామాజిక సేవకుడు కృష్ణారెడ్డి, సంపత్‌ కుమార్‌, బాలరాజు తదితరులు ఉన్నారు.

జాతీయ స్థాయికి ఎంపిక

బల్మూర్‌: మహబూబ్‌నగర్‌ జిల్లాలోని జడ్చర్ల మండలం పోలేపల్లి ఎస్వీకేఎం పాఠశాలలో ఈనెల 7 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి విద్యా బాలవైజ్ఞానిక ప్రదర్శనలో బల్మూర్‌ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి జి.గగన్‌చంద్ర జాతీయ స్థాయికి ప్రదర్శనకు ఎంపికైనట్లు జీహెచ్‌ఎం నరేందర్‌రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 21న పాండిచ్చేరిలో నిర్వహించే జాతీయ స్థాయి ప్రదర్శనలో గగన్‌చంద్ర పాల్గొంటారని ఆయన తెలిపారు.

స్వామి వార్ల కల్యాణానికి ఆహ్వానం

మన్ననూర్‌: ఉమామహేశ్వర ఆలయంలో ఈ నెల 14న శివ పార్వతుల కల్యాణోత్సవానికి రావాలని ఆలయ కమిటీ డైరెక్టర్‌ సంబు శోభ వెంకటరమణ సోమవారం గ్రామస్తులకు పత్రికలు అందజేస్తూ ఆహ్వానించారు. కార్యక్రమంలో సత్యనారాయణ, నారాయణరెడ్డి, బాల్‌నారాయణ, జగతయ్య తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తాడూరు: మండలంలోని శిర్సవాడ ఉన్నత పాఠశాలలో పదో తరగతి 2004–2005 బ్యాచ్‌ చెందిన విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. మిత్రులు యాదయ్య, మాసుమ్‌ బాబా మృతిచెందడంతో వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

16న అంతర్రాష్ట్ర బండలాగుడు పోటీలు

కోడేరు: సంక్రాంతి పండుగ సందర్భంగా మండల కేంద్రంలో 16న అంతర్రాష్ట్ర బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్లు చామంతి రాజు, సొప్పరి తిరుపతయ్యలు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రథమ బహుమతి రూ.80 వేలు, ద్వితీయ బహుమతి రూ.60 వేలు, తృతీయ బహుమతి రూ.50వేలు, 4వ బహుమతి రూ.40వేలు, 5వ బహుమతి రూ.30వేలు, 6వ బహుమతి రూ.20 వేలు, 7వ బహుమతి రూ.15 వేలు, 8వ బహుమతి రూ.10వేలు, 9వ బహుమతి రూ.5వేలతో పాటు షీల్డు అందజేయనున్నట్లు తెలిపారు. బండలాగుడు పోటీలో అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.



కల్వకుర్తి మండలం తిలక్‌నగర్‌లో..



పెద్దకొత్తపల్లిలో భోగి మంటలు..



కోడేరులో పిండి వంటలు చేస్తున్న మహిళలు

భోగ భాగ్యాల భోగి

కొల్లాపూర్‌: సంక్రాంతి పండుగ పురస్కరించుకొని సోమవారం మొదటి రోజు భోగి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేశారు. గొబ్బెమ్మలతో అలంకరించారు. తెల్లవారు జాము నుంచి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. రామాలయం, బండాయిగుట్టం వెంకటేశ్వరస్వామి ఆలయం, మాధవస్వామి దేవాలయాల్లో దేవతామూర్తుల కల్యాణోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. భోగి మంటలను ఏర్పాటు చేసి మహిళలు ఆడి, పాడారు. కొల్లాపూర్‌లో రాష్ట్ర ఎక్సైజ్‌, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్‌, బీఆర్‌ఎస్‌, బీజేపీ పార్టీలకు చెందిన పలువురు నాయకులు పూజల్లో పాల్గొన్నారు.

సందడిగా పల్లెలు

కోడేరు: సంక్రాంతి పండుగ పురస్కరించుకొని పల్లెలు సందడిగా మారాయి. నోరూరించే రకరకాల పిండి వంటలతో ఇంటిల్లిపాది సంతోషంగా గడిపారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాలను సందర్శించారు. వలస వెళ్లిన వారు గ్రామాలకు చేరుకోవడంతో పండుగ శోభ సంతరించుకుంది.



కొల్లాపూర్‌లో వేంకటేశ్వరస్వామి ఆలయం ఎదుట భోగి వేడుకల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు

భోగి సంబురాలు

కల్వకుర్తి రూరల్‌: పట్టణంలోని పలుకాలనీలలో భోగిమంటలు వేసుకున్నారు. చుట్టూ తిరుగుతూ నృత్యాలు చేశారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో భోగి మంటలు వేసుకొన్నారు. చిన్నారులకు భోగి పూలు, పండ్లతో ఆశీర్వదించారు.

లింగాల: మండలంలో వేకువజామున భోగి మంటలు వేశారు. పండుగకు స్వంత గ్రామాలకు చేరుకోవడంతో పండుగ సందడి వాతావరణ నెలకొంది.

వైభవంగా కల్యాణోత్సవం

తిమ్మాజిపేట: మండలంలోని అప్పాజిపల్లి గుట్టపై నిర్వహిస్తున్న స్వయంభూ లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండోరోజు సోమవారం స్వామి వారి కల్యాణోత్సవం అంగరంగా వైభవంగా నిర్వహించారు. వేద బ్రాహ్మణులు మంత్రోచ్ఛరణల కల్యాణోత్సవం కొనసాగించారు. అనంతరం ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి దంపతులు స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు తీసుకొచ్చారు. అంతకుముందు హనుమన్‌ విగ్రహా ఏర్పాటు కోసం ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి భూమి పూజ చేశారు. రేఖావేణుగోపాల్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



స్వామి వారి కల్యాణోత్సవంలో హాజరైన ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి దంపతులు, భక్తులు

కనులపండువగా గోదాదేవివెంకన్న కల్యాణం



పెద్దకొత్తపల్లి దేవల్‌ తిర్మలాపూర్‌లో గోదాదేవి రంగనాయకయ స్వామి కల్యాణం..

సాక్షి, నెట్‌వర్క్‌: పెద్దకొత్తపల్లి దేవల్‌ తిర్మలాపూర్‌లో వేంకటేశ్వర స్వామి దేవాలయంలో గోదాదేవి రంగనాయక స్వామి కల్యాణం నిర్వహించారు. చంద్రమౌళి, రామ్మోహన్‌, సత్యం, మాజీ సర్పంచ్‌ సత్యం, మాజీ ఎంపీటీసీ ప్రతాపరెడ్డి, పురోహితుడు శేషాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

– కల్వకుర్తి పట్టణంలోని వేంకటేశ్వర స్వామి దేవాలయంలో గోదాదేవి కల్యాణ మహోత్సవానికి భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్‌ కల్వ మనోహర్‌, తదితరులు ఉన్నారు.

ఆర్మీడేకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం



ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆహ్వానిస్తున్న నాయకులు

వెల్దండ: మండల కేంద్రంలో 15న నిర్వహించే ఆర్మీ డే వేడుకలకు హాజరుకావాలని సోమవారం సైనిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆహ్వానించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ మాట్లాడారు. దేశ భద్రతలో ఆర్మీ సైనికుల పాత్ర కీలకమన్నారు. పొల్యూషన్‌ కంట్రోల్‌ బోర్డు సభ్యులు బాలాజీసింగ్‌, సింగిల్‌విండో డైరెక్టర్లు సంజీవ్‌కుమార్‌, మట్ట వెంకటయ్యగౌడు, యూత్‌ కాంగ్రెస్‌ మండల అధ్యక్షుడు మట్ట భరత్‌గౌడ్‌, రామకృష్ణ, మల్లేష్‌గౌడ్‌, సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు మట్ట చంద్రశేఖర్‌గౌడ్‌, పురుషోత్తంచారి, ఆర్‌. శ్రీనివాసులు, గ్రామ యువకులు తదితరులు ఉన్నారు.

బాధిత కటుంబాలకు పరామర్శ

చారకొండ: మండలంలోని జూపల్లి గ్రామానికి చెందిన కమ్యూనిస్టు నాయకుడు ఎల్క శ్రీను, గ్రామానికి చెందిన పల్స ఎల్లయ్య గౌడ్‌ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సోమవారం బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఒక్కో కుటుంబానికి రూ.4 వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట మాజీ జడ్పీ వైస్‌ చైర్మన్‌ బాలాజీ సింగ్‌, డీసీసీ ఉపాధ్యక్షుడు వెంకటయ్య యాదవ్‌, ఏఎంసీ డైరెక్టర్‌ ముజ్జుబాయి, మాజీ వార్డు సభ్యులు రామస్వామి, నాయకులు, భగత్‌సింగ్‌ యువజనసంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు



వెల్దండలో బహుమతులను అందజేస్తున్న నిర్వాహకులు



పెంట్లవెల్లిలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

వెల్దండ: సంక్రాంతి పండుగా సందర్భంగా రిక్రియేషన్‌ క్లబ్‌ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో సోమవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. మహిళలు వివిధ రకాల ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. న్యాయ నిర్ణేతలు ముగ్గులను పరిశీలించి నైపుణ్యం ప్రదర్శించి వారిని ఎంపిక చేశారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌ భూపతిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, క్లబ్‌ అధ్యక్షుడు యెన్నం కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, క్రీడా కార్యదర్శి అమర్‌నాథ్‌ యాదవ్‌, మహిళ సంఘం మండల అధ్యక్షురాలు భారతమ్మ, నాయకులు విజేందర్‌రెడ్డి, అల్వాల్‌ రెడ్డి, వజ్రలింగం, రామస్వామి ఉన్నారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో ఎల్లమ్మ గుడి వద్ద విగ్నేశ్వర ఫ్రేండ్స్‌ యూత్‌ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. మాజీ సర్పంచ్‌ వెంకటేశ్వర్‌ రెడి, కాంగ్రెస్‌ నాయకులు డబ్బ ఎల్లయ్య, కస్‌రెడ్డి అశోక్‌రెడ్డి, బ్యాగరి మల్లేష్‌, తగిలి కృష్ణయ్య, దండు చంద్రయ్య, శివ శంకర్‌, అవగారి లక్ష్మయ్య, శ్యామ్‌రావ్‌, శ్రీనివాస్‌ రెడ్డి, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని అమ్మమ్మ గుడి దగ్గర ఐద్వా మహిళా సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళా సంఘం మండల కార్యదర్శి ఆదిలక్ష్మి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్‌లు విజేతలకు బహుమతులు అందజేశారు. మహిళా సంఘం మండల అధ్యక్షురాలు గుండమ్మ, సీఐటీయూ జిల్లా నాయకురాలు శివలీల, గోవిందమ్మ, లక్ష్మీ, మానవాలి, అమృత, అఖిల, స్వరూప, అబ్దుల్లా, శివ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ఘన సన్మానం



మన్ననూర్‌: హైదరాబాద్‌ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో 10 కి.మీ కాలినడకలో క్రీడాకారుడు రాందాస్‌ కాంస్య, రజత పతకాలను సాధించగా, లక్ష్మణ్‌ 5 కి.మీ కాలినడకలో రజత పతకం సాధించారు. రాందాస్‌ అచ్చంపేట పోలీస్‌ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా, లక్ష్మణ్‌ పదర మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయుడి విధులు నిర్వర్తిస్తున్నారు. సోమవారం వారిని వివేకానంద యూత్‌ ఆధ్వర్యంలో మన్ననూర్‌లో సన్మానించారు. కార్యక్రమంలో వివేకానంద యూత్‌ అధ్యక్షుడు చంద్రమౌళి, భరత్‌, రమేష్‌, శివ, శ్రీనివాసులు, రాజారాం, రవి, తుల్స, శంకర్‌ తదితరులు పాల్గొన్నారు.

మాలమహానాడు మండల కమిటీ ఎన్నిక



తెలకపల్లి: జాతీయ మాలమహానాడు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా జనరల్‌ సెక్రెటరీ గాజుల భాస్కర్‌ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో యోగా భవనంలో మాల మహానాడు సమావేశం నిర్వహించారు. మండల కన్వీనర్‌గా దాసరి చెన్నయ్య, కో కన్వీనర్‌గా తుమ్మ చరణ్‌, సలహాదారులుగా చింత కృష్ణయ్య, తుమ్మ బోందయ్య, చెన్నయ్య, భీముడు, ప్రభాకర్‌, విజయ్‌, రవిందర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో గాజుల భాస్కర్‌, చింత సత్తి, సామ మహేష్‌, కూర నిరంజన్‌ పాల్గొన్నారు.

ఉమామహేశ్వరంలో భక్తుల సందడి

అచ్చంపేట: శ్రీశైలం ఉత్తర ద్వారమైన ఉమామహేశ్వరం ఆలయాన్ని సోమవారం భక్తులు అధికసంఖ్యలో దర్శించుకున్నారు. భోగి పండుగ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమ అర్చనలు చేశారు. మంగళవారం సాయంత్రం 4గంటలకు మకరజ్యోతి సందర్భంగా అయ్యప్ప పూజ కార్యక్రమాలు చేపడుతున్నారు.

స్వేరోస్‌ కమిటీలు ఏర్పాటు చేస్తాం

తిమ్మాజిపేట: త్వరలో స్వేరోస్‌ కమిటీలు ఏర్పాటు చేస్తామని అక్షర వెలుగు స్వేరోస్‌ నెట్‌వర్క్‌ జిల్లా ఇన్‌చార్జ్‌ గిద్ద విజయ్‌కుమార్‌ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో స్వేరోస్‌ మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోత్రేపల్లి శేఖర్‌, ప్రధాన కార్యదర్శిగా విజయ్‌, ఉపాధ్యక్షుడిగా చెన్నయ్య, శివ శంకర్‌, పరశురాములు, మీడియా ఇన్‌చార్జ్‌గా నాగరాజు, సభ్యులుగా రాములు, రవిలు ఎన్నికయ్యారు.



అట్టహాసంగా బండలాగుడు పోటీలు

తాడూరు: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు సోమవారం ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి ప్రారంభించారు. సాయంత్రం ముగింపు వేడుకలకు ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి హాజరై బహుమతులు అందజేశారు. మొత్తం 13 వృషభరాజుల జతలు పాల్గొనగా మొదటి మూడు బహుమతులను శ్రీరామ్‌ పౌల్ట్రీ ఇండస్ట్రీ యజమానులు అరుణ్‌ కుమార్‌, సాయికుమార్‌లు రూ.2 లక్షల ఆర్థిక సహకారం అందజేశారు. మొదటి బహుమతి మల్లయ్య వృషభరాజులు నిలిచి రూ.80 వేలు, రెండో బహుమతి రూ. 70 వేలు టీసీఆర్‌ బుల్స్‌(యాదిరెడ్డిపల్లి)వేలు, మూడో బహుమతి ఎస్‌బీఆర్‌ బుల్స్‌ నారాయణపురం రూ.60 వేలు కైవసం చేసుకున్నారు. పాల్గొన్న జతలకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ రమణారావు, సింగిల్‌విండో చైర్మన్‌ రాంచంద్రారెడ్డి, మార్కెట్‌ కమిటీ డైరెక్టర్‌ వెంకటయ్య, కన్వీనర్‌ చిదంబర్‌రెడ్డి, గోపాల్‌నరేష్‌, శివశంకర్‌ రెడ్డి, రెహమాన్‌ పాషా స్థానిక నాయకులు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి

క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్‌



వెల్దండ మండలం కొట్రలో క్రికెట్‌ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న బీజేపీ నాయకులు

సాక్షి, నెట్‌వర్క్‌: సంక్రాంతి పండుగ పురస్కరించుకొని సోమవారం జిల్లా వ్యాప్తంగా పలు క్రీడా పోటీలను నిర్వహించారు. నాగర్‌కర్నూల్‌ మండలం దేశిటిక్యాలలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు తిలకించి మాట్లాడారు. క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్‌ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కల్వకుర్తి మండలం తాండ్రతో పాటు చారకొండ మండలం గైరాన్‌ తండా, బల్మూరు, వెల్దండ మండలంఖిలోని కొట్రలో క్రికెట్‌ పోటీలు ఏర్పాటు చేశారు. లింగాల మండలంలోని కోమటికుంటలో నిర్వహించిన వాలీబాల్‌, కబడ్డీ పోటీలు ముగిశాయి. కల్వకుర్తి మండలంలోని కురుమిద్ద గ్రామంలో కబడ్డీ పోటీలు ఉత్సాహంగా కొనసాగాయి. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో చారకొండ ఎస్‌ఐ శంషుద్దీన్‌, కల్వకుర్తిలో కాయతి ప్రభాకర్‌రెడ్డి, కాటన్‌మిల్‌ గోలి సుదర్శన్‌రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, ఈశ్వరయ్య, బల్మూరులో మాజీ సర్పంచ్‌ నిమ్మల విష్ణు, కల్వకుర్తి మాజీ సర్పంచ్‌ దామోదర్‌ గౌడ్‌, వెల్దండ మాజీ సర్పంచ్‌ వెంకటేశ్వర్‌రావు, బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు బాలస్వామి, కాంగ్రెస్‌ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చారకొండ మండలం గైరాన్‌ తండాలో..



లింగాల కోమటికుంటలో..

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత: కేసు నమోదు

తెలకపల్లి: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సోమవారం మండలంలోని నడిగడ్డ గ్రామ శివారులో పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌ఐ నరేష్‌ తెలిపిన వివరాల ప్రకారం తెల్లవారుజామున దుందుబీ వాగు నుంచి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తున్నారు. హెచ్‌పీ పెట్రోల్‌ బంకు వద్ద వాటిని గుర్తించి పట్టుకుని పోలీస్‌స్టేషనుకు తరలించి సీజ్‌ చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. డ్రైవర్లు గౌరారం గ్రామానికి చెందిన రెకుల శివ, రఘుపతిపేట గ్రామానికి మొక్తాల శివ, ట్రాక్టర్‌ యజమాని రామగిరి గ్రామానికి చెందిన మద్దెలబండ సాయిబాబులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకుందాం

కల్వకుర్తిరూరల్‌: సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వాసవీక్లబ్‌ ఇంటర్నేషనల్‌ అడ్మినిస్ట్రేటర్‌ జూలూరు రమేష్‌బాబు అన్నారు. వాసవీ, వనితా క్లబ్‌ ఆధ్వర్యంలో గాలిపటాలు ఎగురవేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. క్లబ్‌ అధ్యక్షుడు రాఘవేందర్‌, ధనలక్ష్మి, కోటేశ్వర్‌, అశోక్‌, రవి, ప్రకాశ్‌, శంకర్‌, శ్రీనివాస్‌, వెంకటేష్‌, శ్రీనివాస్‌ పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న రమేష్‌ బాబు

మాజీ ఎంపీ మందా జగన్నాథంకు నివాళి

కొల్లాపూర్‌: పట్టణంలోని జగ్జీవన్‌రామ్‌ చౌరస్తాలో నాగర్‌కర్నూల్‌ మాజీ ఎంపీ మందా జగన్నాథంకు కొల్లాపూర్‌కు చెందిన దళిత సంఘాల నాయకులు నివాళులర్పించారు. జగన్నాథం చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కలమంద శేఖర్‌, పుట్టపాగ రాము, గంధం సతీష్‌, కేతేపాగ మధు, పసుపుల రాము, గడ్డం శ్రీను, మహేష్‌, సంఘెం, అగ్రస్వామి, శ్రీనివాసులు, కురుమయ్య పాల్గొన్నారు.

కల్వకుర్తి రూరల్‌: కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో మాజీ పార్లమెంట్‌ సభ్యుడు డాక్టర్‌ మందా జగన్నాథ్‌ చిత్రపటానికి సోమవారం మార్కెట్‌ యార్డు మాజీ చైర్మన్‌లు సింగం విజయ్‌ గౌడ్‌, బాలయ్యలు పూలమాల వేసి నివాళులర్పించారు. మబ్బు సాయన్న మాదిగ, గోపాల్‌ రావు, కృష్ణ, నిరంజన్‌, చిరంజీవి, వీరస్వామి, భాస్కర్‌ తదితరులు పాల్గొన్నారు.

– తిమ్మాజిపేటలోని అంబేడ్కర్‌ విగ్రహం ఎదుట మాజీ ఎంపీ జగన్నాథ్‌ చిత్రపటానికి దళిత సంఘం జిల్లా నాయకులు జోగు ప్రదీప్‌, దానం బాల్‌రాజ్‌ తదితరులు నివాళులర్పించారు. స్వామి, జగన్‌రాజ్‌, కొత్త వెంకటేష్‌, మల్లేష్‌, సురేందర్‌, జోగు శేఖర్‌, టైగర్‌ నర్సింహ్మా, శివ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



కొల్లాపూర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు



కల్వకుర్తిలో..

మృతుడి కుటుంబసభ్యుల నిరసన



కల్వకుర్తి టౌన్‌: పట్టణంలోని సిల్వర్‌జూబ్లీ క్లబ్‌ దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన నాగరాజు (35) కుటుంబసభ్యులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు ఆస్పత్రికి వస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని అడ్డుకొని నిరసన తెలిపారు. న్యాయం చేయాలని కోరారు. బాధిత కుటుంబానికి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. అనంతరం మృతికి గల కారణాలను పోలీసులను అడిగి తెలుసుకొని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. మృతుడి భార్య మమత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునట్లు కల్వకుర్తి సీఐ నాగార్జున తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్‌ఐలు మాధవరెడ్డి, రాంచందర్‌ జీ, పోలీసులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఎమ్మెల్యే వెంట పీసీబీ మెంబర్‌ బాలాజీసింగ్‌, నాయకులు ఆనంద్‌ కుమార్‌, విజయ్‌కుమార్‌ రెడ్డి, రమాకాంత్‌, అశోక్‌ రెడ్డి, శ్రీకాంత్‌ రెడ్డి, శ్రీనివాస్‌ రెడ్డి, భూపతిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.